విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర - పాలకోడేరు : పేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పాలకోడేరు మండలం పాలకోడేరు జగనన్న లే అవుట్‌ను ఆకస్మిక తనిఖీలు చేసి ,జిల్లా కలెక్టరు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ లే అవుట్‌లో 235 గృహాలకు గాను 18 ఇండ్లు పూర్తి అగుట ,మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉండుట పట్ల అసహనం వ్యక్తం చేస్తూ ఈ నెలాఖరుకు ఇళ్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, అర్బన్ లే అవుట్ ల్లో మౌలిక వసతులు సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల్లో ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరగాలని బిబిఎల్ నుండి బి ఎల్ కు, బి ఎల్ నుండి ఆర్ ఎల్ కు, ఆర్ ఎల్ నుండి ఆర్ సిలకు ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరిగే విధంగా చూడాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో పనికావాలని అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. జిల్లా కలెక్టరు వెంట ఇన్‌చార్జి గృహ నిర్మాణ శాఖ పిడి బి.పిచ్చియ్య, ప్రత్యేక అధికారి బి. రమణ, తహశీల్దారు షేక్ హుస్సేన్, ఎంపీడీవో యం యన్ గంగాధరరావు, డీఈఈ పి. శివరామరాజు, ఏఈ బీవీ నరసింహారావు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, తది తరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర -భీమవరంటౌన్ : ప్రజలకు కలెక్టరేట్ మరింత అందుబాటులో ఉండేందుకు జిల్లా కలెక్టరేట్‌ను మార్కెట్ యార్డుకు శాశ్వతంగా తరలించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేయడం అభినందనీయ మని, ఈ సందర్భంగా ముఖ్య మంత్రి జగన్‌కు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నా మని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. కలెక్టరేట్ ను మార్కెట్ యార్డ్ కు తరలించేందుకు ప్రభుత్వం జీవో జారీ చేయడంతో శనివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో సంబరాలు జరిగాయి.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన లో భాగంగా నూతనంగా పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడటం, జిల్లాకు భీమవరం కేంద్రంగా ముఖ్యమంత్రి జగన్ నిర్ణయం తీసుకుని అమలు చేయడంతో తాను జీవితాంతం ముఖ్యమంత్రి జగన్ కి రుణపడి ఉంటానన్నారు. ఈనెల 4వ తేదీన జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భీమవరం కేంద్రంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తామని, అదే రోజు తాడేరు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తహసీల్దార్ వై. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ ఎస్. శివరామకృష్ణ , ఎంపీడీవోలు రామచంద్ర ప్రభు, ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ గ్రంధి పవన్ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా డ్వామా పీడీగా రాము

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా డ్వామా పీడీగా అరవపల్లి రాము శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పీడీగా పనిచేసిన రాంబాబు కమిషనరేట్‌కు రిపోర్ట్ చేయనున్నారు. ఏలూరు జిల్లా డ్వామా పీడీగా బాధ్యతలు చేపట్టిన రాము గతంలో నల్లజర్ల, చాగల్లు, తాళ్లపూడి, ఉంగుటూరు, కొవ్వూరు, నిడదవోలు ఎంపిడిఓ గా పనిచేశారు. అనంతరం పదోన్నతిపై సెక్రటేరియట్ లోని లీగల్ సెక్షన్ లో కోర్ట్ కేసులు పరిష్కార విభాగంలో పనిచేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు జిల్లా డ్వామా పి.డి. గా పోస్టింగ్ ఇవ్వడంతో శనివారం ఏలూరు జిల్లా డ్వామా పి.డి. గా బాధ్యతలు స్వీకరించారు. అరవపల్లి రాము కు పలువురు జిల్లా అధికారులు, డ్వామా సిబ్బంది అభినందనలు తెలియజేసారు.

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కృషి చేయాలి

విశాలాంధ్ర-ఆకివీడు: విద్యార్థుల భవిష్యత్తుకి ఉపాధ్యాయులు ఎంత కృషి చేస్తారో, తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యత తీసుకోవాలని ఆకివీడు నగర పంచాయతీ చైర్మన్ జానీ హైమావతి అన్నారు. శని వారం ఆకివీడు ఆదిత్య విద్యాసంస్థల వార్షికోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, క్రమశిక్షణ మొదలగు క్రీడా రంగాలలో విద్యార్థులు ప్రతిభ చూపించే విధంగా ఆదిత్య విద్యాసంస్థలు పనిచేస్తున్నాయన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో, వ్యాసరచనలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్య సంస్థల ప్రిన్సిపల్ ఉండ్రమట్ల కనకదుర్గ, వైసిపి నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి గంగాధర్, నగర పంచాయతీ వైస్ చైర్మన్ వంగ జోష్నా , యోగా గురువు సాంబశివరావు, నగర పంచాయతీ కౌన్సిలర్లు కిమిడి అరుణకుమారి, బొల్లా వీర శ్వేత, నాగలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై అవగాహన

విశాలాంధ్ర - లింగపాలెం : పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శింగగూడెం ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో పాల్గొన్న శింగగూడెం సర్పంచ్ కోటగిరి వెంకట సుప్రియ పలు సూచనలు చేశారు. ధైర్యంగా పరీక్షలు రాయాలని తెలిపారు. ఎటువంటి ఆలోచనలు లేకుండా పరీక్షలపైనే దృష్టి పెట్టాలన్నారు. ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్యాడ్‌లు, పరీక్షల కిట్‌లు బహుకరించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, విద్యా కమిటీ చైర్మన్ వెంకటేశ్వరమ్మ, కోటగిరి హరీష్, కోటగిరి చినబాబు, ఉపాధ్యా యులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో కాంగ్రెస్ నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నిరాహార దీక్ష శిబిరంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్, శ్రీకాకుళం జిల్లా ఇన్‌చార్జి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలుకులూరి అర్జునరావు మీడియాతో మాట్లాడారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ జోడో యాత్ర సక్సెస్ ఫుల్ గా జరిగిందన్నారు. జోడో యాత్రకు వచ్చిన అపూర్వ స్పందన చూసి ప్రధాని మోడీ భయపడ్డారని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ప్రధాని మోడీ ఊహించడం వల్లే పార్లమెంట్ నుంచి బహిష్కరించారని అన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలు కూడా వెల్లడవుతున్నాయని అర్జునరావు అన్నారు. పిసిసి డెలిగేట్ షేక్ మహబూబ్ జానీ, వర్ధనపు కాసులు, రొక్కాల బన్నీ పాల్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఏలూరులో

తాడేపల్లిగూడెంలో

ఎన్ని అడ్డంకులెదురైనా

విశాఖ ఉక్కును కాపాడుకుంటాం

వామపక్ష కార్మిక సంఘాలు

విశాలాంధ్ర -ఏలూరు : కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా విశాఖ ఉక్కును పరిరక్షించుకుంటామని వామపక్షాలు ఎలుగెత్తి చాటాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గత 700 రోజులుగా విశాఖపట్నంలో జరుగుతున్న దీక్షలకు సంఘీభావంగా శనివారం నాడు ఏలూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్లో ఏఐటీయుసి, ఐఎఫ్టియు, సిఐటియు ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసి జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుంటామని పేర్కొన్నారు. మోడీ, అమిత్ షాలు దేశ సంపదను కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబానీలకు అప్పగించడాన్ని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకించారు. ఆంధ్ర రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను మోడీ ప్రభుత్వం విస్మరించిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు మానుకోకపోతే తగిన గుణపాఠం ఉద్యోగ కార్మిక సంఘాలు చెప్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు జిల్లా మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, ఎ. అప్పలరాజు, కడుపు కన్నయ్య, పోలా భాస్కర్, బళ్ళ కనకదుర్గారావు, కె. రాంబాబు, ఎస్ బాలు,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు, ఐఎఫ్ టియు జిల్లా నాయకులు కాకర్ల అప్పారావు, గని శెట్టి ఈశ్వరరావు, జనపాల రవి, యశ్వంత్ కుమార్, పి. సూకరాజు, ఐఎఫ్టియు నాయకులు మంగం అప్పారావు, ప్రసాద్, ఇల్లా శ్రీను, మంగం పెద్దిరాజు, పాండు, రామ్మోహన్,కే రాజు, ఆంజనేయులు, కుమార్, సిఐటియు నాయకులు వి వివిఎన్ ప్రసాద్, కోటేశ్వరరావు, జి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో

విశాఖఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించని పక్షంలో ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సోమసుందర్ హెచ్చరించారు.ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కుకార్మికుల పోరాటం మొదలై 700 రోజులకు చేరుకున్న సందర్భంగా శనివారం తాడేపల్లిగూడెంలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల కార్యకర్తలు ఆర్టీసీ డిపో ఎదుట భారీధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ధర్నా చేస్తున్న కార్మికుల నుద్దేశించి డి. సోమసుందర్ మాట్లాడుతూ రాష్ట్రప్రజల త్యాగాలతో, పోరాటాలతో ముడిపడిన విశాఖ ఉక్కుపరిశ్రమను కేంద్రం ప్రైవేటుపరం చేయాలని చూడటం ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను, ప్రయోజనాలను దెబ్బ తీయడమే అవుతుందని అన్నారు. నాణ్యమైన ఉక్కును ఉత్పత్తిచేస్తూ ఉత్పాదకతలో ఉన్నత ప్రమాణాలు సాధిస్తున్న విశాఖఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని సోమ సుందర్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే విశాఖఉక్కును ప్రైవేటు వారికి కట్టబెట్టడం దారుణమని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు మాట్లా డుతూ విశాఖఉక్కు ఆంధ్రులహక్కు పేరుతో సాగిన ప్రజాఉద్యమం ఫలితంగా ఉక్కు కర్మా గారం ఏర్పడిందని ,లక్షలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నదన్నారు. దానిని పరిరక్షించడానికి పోరాటం సాగిస్తామని అన్నారు. భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికుల పోరాటాన్ని పట్టించుకోకుండా ప్రైవేటీకరణ చేస్తే దానికి పాలకపార్టీలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ధర్నాలో మునిసిపల్, ఆర్టీసి, భవననిర్మాణ కార్మికులు, సి.డబ్ల్యు.సి., ఎస్.డబ్ల్యు.సి., మార్కెట్ యార్డ్, ఏరియా ఆసుపత్రి, అనుబంధం మినీ ట్రక్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విశాఖఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించాలని, ప్రభుత్వరంగంలోనే ఉక్కుకర్మా గారం కొనసాగించాలని, విశాఖ ఉక్కుకు ఐరన్ ఓర్, బొగ్గు కేప్టివ్ గనులను కేటాయించాలని, విశాఖ కార్మికులకు మద్దతుగా పోరాటం కొనసాగిస్తామని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవననిర్మాణ కార్మిక సంఘం ఏరియా నాయకులు పడాల శ్రీనివాస్ , మెండెం జేమ్స్, అంకం భాస్కరరావు , సింహాచలం, పెరికెల శివ, చల్లా శ్రీనివాస్, పోలిరాతి ఆదినారాయణ, కాకర్ల రాంబాబు, పిల్లంగోళ్ళ కృష్ణ, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏడిద నానీ, కొడమంచిలి చంద్రరావు, కే. కాటమరాజు, యు. నాగరాజు , మండేల్లి రామకృష్ణ, బొబ్బిలి రామాంజనేయులు , అల్లం నరేంద్ర, సావిత్రి, శారమ్మ, అల్లం వీర వెంకటలక్ష్మి, నాగమణి, సి.డబ్ల్యు.సి. గోడౌన్ లేబర్ యూనియన్ నాయకులు తాడేపల్లి వెంకటేష్, గాది శ్రీనివాస్, గంటా సింహాచలం , యాళ్ళ శ్రీను, హరిబాబు, ఎస్.డబ్ల్యు.సి.గోడౌన్ యూనియన్ నాయకులు మాదాసు సత్యనారాయణ, యాండ్ర ఆంజనేయులు, వనచర్ల జయ రాజు, కాటుబోయిన జగన్నాధం, జుత్తిగ శ్రీరామ్, పాసిన దుర్గారావు, యర్రా శ్రీను , మార్కెట్ యార్డ్ హమాలీ యూనియన్ నాయకులు మేళం నాగరాజు, టి. కృష్ణంరాజు, వెంకట్రావు, ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కోసూరి శ్రీనివాస్, ఎస్.కే. బాషా తదితరులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ ఆసరాలో అపశృతి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: పట్టణంలోని ఆలపాటి గంగా భవాని కళ్యాణ మండపంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. చింతలపూడి ఎమ్మెల్యే విఆర్ ఎలిజా హాజరైన ఈ కార్యక్రమానికి పట్టణంలో ఉన్న మెప్మా మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 500 మంది పట్టే మండపానికి అధికారుల అత్యుత్సాహం వల్ల సుమారు రెండువేల కు పైగా మహిళలు విచ్చేశారు. ఈ సమావేశానికి రాకపోతే ఆసరా వడ్డీ పథకం వర్తించదని కొంతమంది మెప్మ సిబ్బంది బలవంతం చేయడంతో రెండు వేలకు పైగా వచ్చారు. అక్కడ కనీసం మంచినీటి సౌకర్యం కల్పించలేదు. మండపంలో కిక్కిరిసి పోవడంతో ఊపిరాడక మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారు .ఒక మహిళ ఊపిరి అందక బయటకు వచ్చి కుప్పకూలి పడిపోవడంతో వెంటనే స్పందించిన పోలీసులు ఆ మహిళను పోలీసు వాహనంలో ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనితో ఆగ్రహించిన మహిళలు లోపల ఉండలేక తాగునీరు లేక కార్యక్రమం నుండి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తుండగా డ్వాక్రా సీసీలు గేట్లు వేసి వారిని బయటకి వెళ్ళనీకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడంతో మహిళలు గేట్లు తోసుకొని ఎవరి దారిన వారు ఇళ్లకు వెళ్ళిపోయారు. వైద్యం పొందుతున్న చేబ్రోలు వరలక్ష్మి ను ఎమ్మెల్యే పరామర్శించారు. మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మామిడికి తీవ్ర నష్టం

విశాలాంధ్ర -నూజివీడు : శుక్రవారం, శనివారం నూజివీడు ప్రాంతంలో భారీ వర్షం ఈదురుగాలులకు మామిడి పంటకు తీవ్ర నష్టం జరిగింది. శుక్రవారం సాయంత్రం 4గంటలకు ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమై ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం, ఈదురుగాలులతో నూజివీడు ప్రాంతంలోని వెంకటాద్రిపురం, హనుమంతుని గూడెం, మిట్టగూడెం, దిగవల్లి తదితర ప్రాంతాలలో భారీ నష్టాన్ని మామిడి పంటకు కలుగజేసింది .పెద్ద సంఖ్యలో చెట్ల కొమ్మలు విరిగి నేలకూలిపోయాయి. కొబ్బరి చెట్లు సైతం నేలకొరిగి పోయాయి. రహదారులకు అడ్డంగా పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. గత వారం కురిసిన వర్షాలతో మంగు తెగులు వ్యాపించి అనేకమంది గత రెండు రోజులుగా మామిడి పంటకు మందులు స్ప్రే చేస్తూ ఉండగా ఈ అకాల వర్షాలు కొట్టిన మందులు కూడా పనిచేయకుండా నష్టం కలిగించాయని రైతులు వాపోతున్నారు. మామిడి పంట కు జరిగిన అపార నష్టాన్ని పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్, కార్యదర్శులు పి. జమలయ్య, ఎం. యలమందరావు తదితరులు ఆదివారం నూజివీడు ప్రాంతంలో మామిడి తోటలను పరిశీలించనున్నారు.

స్వయం సహాయ సంఘాల మూడో విడత రుణమాఫీ

విశాలాంధ్ర-ఆగిరిపల్లి : నూజివీడు నియోజకవర్గం లోని ఆగిరిపల్లి మండలంలో శనివారం ఆగిరిపల్లి జడ్పీ పి హెచ్ స్కూలులో స్వయం సహాయ సంఘాలు 3వ విడత ఆసరా సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు 1237 గ్రూపులలోని 12,734 సభ్యులకు రూ.12 కోట్ల 56 లక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్ హెచ్ జి మహిళలకు ఋణమాఫీ చేశారన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఏపీఎం బొలగాని రామకృష్ణ ను ఎమ్మెల్యే అభినందించి సభలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ అనుషా , జెడ్పీటీసీ పి.వీరబాబు, ఎంపీడీవో కందుల వాణి , వైసిపి మండల అధ్యక్షులు పల్లగాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



గంగిశెట్టి మృతికి సంతాపం

విశాలాంధ్ర-వీరవాసరం: తొలితరం కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమ యోధుడు కడలి గంగిశెట్టి మృతి పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన నౌడూరులోని గంగిశెట్టి ఇంటికి వెళ్లి గంగిశెట్టి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుమారుడు మృత్యుంజయుడుని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గీత కార్మిక ఉద్యమంలో పాల్గొని అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి పరిష్కారం చేశారన్నారు.

మాజీ ఎమ్మెల్యే, ఎంఎల్‌సి పరామర్శ : జాతీయ, రాష్ట్ర జిల్లా స్థాయి ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన అమరజీవి కడలి గంగిశెట్టి మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, మాజీ ఎంఎల్‌సి మేకా శేషబాబు అన్నారు. నౌడూరులోని గంగిశెట్టి ఇంటికి శనివారం వారు వెళ్లి గంగిశెట్టి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుమారుడు మృత్యుంజయుడుని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంచార జాతుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పెండ్ర వీరన్న, తెలుగు యువత కౌరు శివకృష్ణ, పెచ్చేట్టి కోటేశ్వరరావు గ్రామ అధ్యక్షులు బొల్లెంపల్లి ప్రసాద్, మైగపుల నాయుడు, వీరవల్లి సురేష్, కౌరు వెంకటేశ్వరరావు, పాల అజయ్ కుమార్ గోస్, నున్నబోయిన సత్యనారాయణ, కేతా సత్యనారాయణ, కోడి శేషయ్య, పీతాని నాగేశ్వరావు, కుక్కల మునెంద్ర, బొల్లెంపల్లి వెంకటేశ్వరరావు, వీరవల్లి ప్రసాద్, కడలి రామకృష్ణ, కడలి ప్రసాద్, ఆచంట కనకచలం, యాలబండి సూరిబాబు తదితరులు నివాళులు అర్పించారు.

నిరుద్యోగులను మోసం చేసిన ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసినట్లే నిరుద్యోగులను కూడా ముఖ్య మంత్రి జగన్ మోసం చేస్తున్నారని టిడిపి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బడేటి చంటి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏలూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తటం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జాలా బాలాజీ,కొల్లేపల్లి రాజు, పెద్ది బోయిన శివప్రసాద్, పూజారి నిరంజన్, మారం హనుమంతరావు, జాలా బాలాజీ, మల్లెపు రాము, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ముఖ్యమంత్రి ధ్యేయం

విశాలాంధ్ర-తణుకు: ప్రతి మహిళకు ఆర్థికంగా అండగా నిలవాలనేదే ముఖ్యమంత్రి జగన్ సంకల్పమని రాష్ట్ర పౌర సరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు . శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మూడో విడత ఆసరా సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో సంక్షేమ పథకాల ద్వారా అందించే సొమ్మును నేరుగా మహిళల ఖాతాలలో వైసీపి ప్రభుత్వం జమ చేస్తుందన్నారు తణుకు మండలానికి సంబంధించిన రూ. 5 కోట్ల 71 లక్షల విలువ గల చెక్కును అందించారు. అనంతరం డ్వాక్రా మహిళలు జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, వైసిపి నాయకులు,కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

3న కలెక్టరేట్‌లో స్పందన

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని గోదావరి సమావేశ మందిరంలో ఈనెల 3వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 'స్పందన' కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని డివిజనల్, మండల, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం ఉంటుందన్నారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు ధరించి భౌతికదూరం పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రూప్4 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- పరీక్షకు 710 అభ్యర్థులు హాజరు

- జిల్లా రెవెన్యూ అధికారి ఏవీఎన్ఎస్ మూర్తి వెల్లడి

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లాలో ఈ నెల 4వ తేదీ జరుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ ఫోర్ సర్వీసెస్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని, జిల్లా రెవెన్యూ అధికారి ఏవీ ఎన్ఎస్ మూర్తి సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఏలూరు కలెక్టరేట్ డిఆర్వో ఛాంబర్ లో ఏపీపీఎస్సీ గ్రూప్ 4 సర్వీసెస్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారు లతో డీఆర్‌వో ఏవీఎన్ఎస్ మూర్తి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మూర్తి మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్ 4 సర్వీసెస్‌కు సంబంధించిన పోస్టుల భర్తీకి నిర్వహించనున్న కంప్యూటర్ బేస్డ్ ఆన్‌లైన్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఈ నెల 4వ తేదీ మంగళవారం ఈ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు.ఈ పరీక్షకు 710మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షా సమయంలో ఆర్టీసీ బస్సులు సమయమపాలన పాటించి బస్సులు నడపాలని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి కృష్ణంరాజు, లైజాన్ ఆఫీసర్లు కిరణ్మయి గాయత్రి, ఆర్టీసీ ప్రతినిధి నరసింహ రావు, వైద్య ఆరోగ్య శాఖ,పరీక్ష కేంద్రాల కాలేజీ ప్రతినిధులు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రసాదు, సిబ్బంది మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ఏలూరు: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల శాఖపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అన్నారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాలను ఆయన పర్యటించి, పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. స్థానిక పంపుల చెరువు సమీపంలోని 44వ సచివాలయాన్ని సందర్శించిన ఆయన అక్కడి ఉద్యోగులతో మాట్లాడారు. సమీపంలోని 40వ సచివాలయాన్ని సందర్శించేందుకు వెళ్లగా అక్కడ సిబ్బంది ఇంకా సచివాలయాన్ని తీయకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది వచ్చే వరకు అక్కడే వేచి ఉన్న కమిషనర్ వారి పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని, విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి ఆయన వెంట ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ అందజేత

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కాగుపాడు హైస్కూల్ విద్యార్థులకు చేబ్రోలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం 40 మంది విద్యార్థులకు పరీక్షలు రాయడానికి అవసరమైన స్టేషనరీలను అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు శీతాల సత్యనారాయణ, కార్యదర్శి అడపా శోభ రాణి, కోశాధికారి ఆకుల పాండురంగ, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపాధ్యాయులు వెంకన్న బాబు, కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాబురావుకు ఉగాది పురస్కారం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి డాక్టర్ మల్లిపూడి చిన్న బాబురావు విశ్వగురు ఉగాది పురస్కార అవార్డుకు ఎంపిక య్యారని శనివారం చెప్పారు. ఈ అవార్డును హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం అందుకోనున్నారు. బాబు రావుకు విశ్వగురు ఉగాది పురస్కార అవార్డు రావడం పట్ల మండలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గణపవరం మండలం వాకపల్లి గ్రామంలో శనివారం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు పీహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ పులపర్తి సంతోష్ నాయుడు, డాక్టర్ పి కిరణ్మయిలు ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. నేత్ర వైద్యాధికారి ఐ శ్రీనివాస్ వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 61మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందరికీ కళ్ళజోళ్ళు పడ్డాయని వారికి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదిమూలం శ్రీనివాస్, సిహెచ్ఓ జె. విల్సన్ బాబు, ఏఎన్ఎం ఇ వరలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ టి రూత్ కుమారి,ఆశ కార్యకర్తలు శిరోమణి, సూర్య కుమారి, ఝాన్సీ, ఎం. నల్లయ్య, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నిరసన

విశాలాంధ్ర -కైకలూరు : తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో టిడిపి కౌన్సిలర్ యుగంధర్ పై వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు చేసిన దాడిని కైకలూరు టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగంధర్ పై జరిగిన దాడికి నిరసన వ్యక్తం చేస్తున్న రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండీ రాకేష్ ను పోలీసులు అరెస్ట్ చేయడం హేయమన్నారు. సీఎం జగన్ మోహన్ అండతో వైఎస్ఆర్సిపి నాయకులు గూండా కన్నా ఎక్కువగా ప్రవర్తిస్తున్నారని, యుగంధర్ పై చేయి చేసుకున్న వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లను వెంటనే సస్పెండ్ చేయాలని వారిని అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయాలని టిడిపి నాయకుల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి జయశ్యామల మాల్యాద్రి, చెక్క పూర్ణ, ఏలూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి కూర్మాల జగదీష్, కైకలూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట వినయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంచి కంటి శ్రీనివాసరావు, 9వ వార్డు సభ్యులు అద్దేపల్లి బ్రహ్మయ్య, పైడిమర్రి రాము, కోపూరు మణికంత, కొనిపాకుల సుబ్రహ్మణ్యం, కొల్లూరి రామారావు, కనిశెట్టి శ్యాము, తదితరులు పాల్గొన్నారు.



రాయప్పకు సన్మానం

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెం ఎస్‌బీఐలో సీనియర్ హెడ్ జనరల్ అటెండెంట్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన రాయప్ప దంపతులను బ్యాంక్ మేనేజర్ కృష్ణప్రసాద్, బ్యాంకు సిబ్బంది శనివారం ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో రాయప్ప నిబద్ధతగా పనిచేసి అందరి మన్ననలను పొందాడని సిబ్బంది అన్నారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదార్ల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తిగా ఈయనను కొనియాడారు. రాయప్పను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు సూచించారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సేవలు అమూల్యం

విశాలాంధ్ర -భీమవరం: దేశంలోని అతిపెద్ద బంగారు మరియు వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ భీమవరం షోరూమును శనివారం పునఃప్రారంభించింది. ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన విధాన పరిషత్ చైర్మన్ కొయ్యే మోషేను రాజు, ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పేరెన్నిక గల వజ్రాభరణాలను భీమవరం వినియోగదారులకు అందిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్వాహకులను అభినందించారు. కార్పోరేట్ బాధ్యతగా సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మలబార్ గోల్డ్ ను ప్రశంసించారు.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధులు అర్జున్, ఇంతియాజ్, నిఖిల్ చంద్రన్ మాట్లాడుతూ షోరూములో వెరైటీ డిజైన్లతో పాటు, 4.9% నుండి ప్రారంభమయ్యే సహేతుకమైన తరుగు చార్జీలతో విస్తృత శ్రేణిలో ఆభరణాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. బంగారు, వజ్రాలు, ప్లాటినం, విలువైన రత్నాభరణాలు, వెండి ఆభరణాలు, పెళ్లి ఆభరణాలు, సాంప్రదాయ ఆభరణాలు, రోజువారీ ధరించే ఆభరణాల విశేషమైన శ్రేణి ఈ మలబార్ షోరూములో ప్రదర్శిస్తున్నామన్నారు. ఎంపిక చేసిన ప్రముఖ ఉప-బ్రాండులైన 'మైన్' డైమండ్ జ్యువెలరీ, 'ఎరా' అనకట్ డైమండ్ జువెలరీ, 'డివైన్' ఇండియన్ హెరిటేజ్ జువెలరీ, 'ఎథ్నిక్స్' హ్యాండ్ క్రాఫ్టెడ్ జ్యువెలరీ కలెక్షన్, ప్రీసియా, విలువైన రత్నాల ఆభరణాల 'జౌల్ జీవనశైలి ఆభరణాలు మొదలగు డిజైన్లను ప్రదర్శనలో ఉంచామన్నారు. ప్రతి 30,000 రూపాయల కొనుగోలుతో 100 మిల్లీ గ్రాముల బంగారు నాణేనికి సమానమైన విలువను అందిస్తున్నామన్నారు. డైమండ్, జెమ్ స్టోన్, పోల్కీ డిజైన్ల ఆభరణాల కొనుగోలుపై 250 మిల్లీ గ్రాముల బంగారు నాణేనికి సమానమైన విలువను పొందవచ్చని 23 ఏప్రియల్ వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వినియోగదారులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లే అవుట్‌లో మౌలిక సదుపాయాల కల్పన

విశాలాంధ్ర-వీరవాసరం: జగనన్న లే అవుట్ లకు వెళ్ళే రహదారిని యుద్ధ ప్రాతిపదికన నిర్మించి ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం వీరవాసరం మండలం బాలేపల్లి గ్రామంలో జగనన్న రెండు లే అవుట్ లను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న లే అవుట్ లలో ఏ ఇబ్బందులు తలెత్తినా వెను వెంటనే జిల్లా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే పరిష్కారం చూపుతామని, పనులు ముందుకు సాగుటకు అవకాశం ఏర్పడు తుందన్నారు. రహదారిని వేగ వంతంగా పూర్తి చేసి ఇళ్లను మొదలు పెట్టాలన్నారు. లే అవుట్‌లో మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తి దృష్టి పెట్టాలన్నారు. కలెక్టరు వెంట ఇన్‌చార్జి గృహ నిర్మాణ శాఖ పిడి బి.పిచ్చియ్య, ఈఈ బి.వెంకట రమణ, తహశీల్దారు బి.సుందరరాజు, ఇన్‌చార్జి యంపిడివో యస్.ఉమామహే శ్వరరావు, ఇన్‌చార్జి గృహ నిర్మాణ శాఖ ఏఈ, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాల వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-టీ నరసాపురం : చిరు ధాన్యాల వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని చింతలపూడి సిడిపిఓ పి.మాధవి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు చిరుదాన్యాల ప్రాముఖ్యత పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలతో పాటు అనారోగ్య బాదితులు చిరు దాన్యాలు తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు మినరల్స్ ఉండే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. రక్త హీనత వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రతిరోజూ చిరు దాన్యాలతో పాటు పాలు, పండ్లు, కోడిగుడ్లు, ఆకుకూరలు కూడా తీసుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లు ఎం లక్ష్మీ, ఉష, మణి తదితరులు పాల్గొన్నారు.

రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-ఆకివీడు: వంగవీటి రంగ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్నది ఆకివీడు రాధారంగ మిత్రమండలి అని నగర పంచాయతీ చైర్ పర్సన్ జామి హైమావతి, మాజీ ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి గంగాధర్ లు అన్నారు. శనివారం ఆకివీడు మాదివాడ రంగా విగ్రహం వద్ద రాధా రంగ మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వైస్ చైర్మన్ పుప్పాల సత్యనారాయణ, కౌన్సిలర్ నిమ్మల నాగు, మోటుపల్లి కుమారి, గేదెల అప్పారావులు మాట్లాడుతూ పేదల కోసం ఏదైనా చేసే వ్యక్తి రంగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చలపతి, డి.వి రమణమూర్తి, మోర జ్యోతి రెడ్డి, షేక్ హుస్సేన్, పుప్పాల చిన్న, సాయి తో పాటు రాధా రంగ మిత్ర మండలి సభ్యులు, రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మట్టపర్రులో ఇదేం ఖర్మ

విశాలాంధ్ర -పోడూరు: మండలం లోని మట్టపర్రు లో మండల టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మండల టీడీపీ నాయకులు, స్థానిక కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల

రామానాయుడు మాట్లాడుతూ గ్రామానికి టిడిపి హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గత నాలుగు సంవత్సరాలు కాలంలో ఏటువంటి అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగాలంటే రానున్న ఎన్నికలలో టీడీపీ కి ఓటు వెయ్యాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మండల టీడీపీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు నమోదు చేసుకొన్నారు. సర్పంచ్ దొమ్మేటి శ్రీను, టీడీపీ నాయకులు బొక్కా నాగేశ్వరరావు, ఎల్లమెల్లి వెంకటరావు, కుక్కల సత్యనారాయణ, కేతా హరి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణ పూర్తిగా జరగాలి

విశాలాంధ్ర-భీమవరం: రెవిన్యూ రికార్డులు స్వచ్ఛీకరణ ప్రతి గ్రామంలో నూటికి నూరు శాతం జరగాలని జిల్లా జాయింటు కలెక్టరు జె వి మురళి సంబంధిత అధికారులు ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో రెవిన్యూ స్వచ్ఛీకరణ పై సబ్ కలెక్టరు,డిఆర్ఓ ,ఆర్డిఓ ,సర్వే అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా జాయింటు కలెక్టరు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవిన్యూ రికార్డులు స్వచ్ఛకరణ భాగంగా ప్రతి గ్రామంలో ప్రతి భూమి , ప్రతి సర్వే నెంబర్ వద్ద సంబంధిత

వీఆర్వో, గ్రామ సర్వేయర్ స్వయంగా వెళ్ళి రెవిన్యూ రికార్డులు , దస్త్రా వేజులు తనిఖీ చేయాలన్నారు. ఏమైనా లోటుపాట్లు ఉన్నట్లయితే ఆయా రైతులు ఆ యజమానుల సమక్షంలోనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. కొన్ని చోట్ల మందకొండిగా జరుగుతుందని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏక్కడ వివాదాలకు అవకాశం లేకుండా రెవిన్యూ రికార్డు స్వచ్ఛీకరణ జరగాలని జిల్లా జాయింట్ కలెక్టరు జె వి మురళి సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు ఎం సూర్య తేజ, జిల్లా రెవిన్యూ అధికారి కె. కృష్ణ వేణి, డి ఆర్ వో దాసి రాజు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా , తది తరులు పాల్గొన్నారు.

మట్టిని విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మట్టిని వ్యాపార నిమిత్తం ఇతరులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గనుల శాఖ ఏలూరు జిల్లా సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. మండలం పరింపూడి గ్రామ రెవెన్యూ పరిధి దిప్పకాయలపాడు గ్రామ శివారు రాజు చెరువులో అక్రమంగా పరిమితికి మించి మట్టి తోలకాలు తోలుతున్నారని ఏలూరు జిల్లా మైనింగ్ ఏడి సుబ్రహ్మణ్యం శనివారం రాజు చెరువును పరిశీలించారు. చెరువు తవ్వకం సక్రమంగా లేదని, మట్టిని తవ్వుకునేవారు వారి ఇష్టం వచ్చిన చోటల్లా చెరువును తవ్వడంతో చెరువులో క్వారీలను తలపించే విధంగా పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. రెవెన్యూ శాఖ ద్వారా పంట పొలం మెరక చేసుకోవడానికి అనుమతి తీసుకున్నప్పుడు మట్టి తోలకాలు పొలంలోనికే తరలించాలన్నారు.ఇతర వ్యాపార నిమిత్తం మట్టిని విక్రయిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈయన వెంట మైనింగ్ శాఖ సిబ్బంది, పరింపుడి విఆర్ఓ రామ్మోహన్రావు, ఇరిగేషన్ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

10 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

విశాలాంధ్ర -ఆగిరిపల్లి : జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్ పి రాహుల్ దేవ్ శర్మ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ సిబ్బందికి, మహిళా పోలీసులకు పలు సూచనలను,ఆదేశాలను జారీ చేశారు.పరీక్ష కేంద్రాల వద్ద ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ ఒక్కరికి ఫోన్లు అనుమతించకూడదని, పరీక్ష కేంద్రాలకు దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు.విద్యార్థులను గం.9:30 లోపే పరీక్ష హాల్లోకి అనుమతించాలని, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు అందరికంటే ముందుగా పరీక్షా కేంద్రాల వద్ద 7.30 కల్లా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని,పోలీస్ పెట్రోలింగ్ చేయాలని ఆదేశించారు. ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఆగిరిపల్లి ఎస్ఐ సంబూరు చంటిబాబు, మండల మహిళా పోలీసులందరూ ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మాడెం సత్యనారాయణ

విశాలాంధ్ర -కైకలూరు : కైకలూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మాడెం వీర వెంకట సత్యనారాయణ ఎన్నికయ్యారు. స్థానిక బార్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో ఆయన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాది తుమ్మలపల్లి బాలకృష్ణారావు ఎలక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించగా దీనిలో వైస్ ప్రెసిడెంట్ గా ఎం ఎస్ ఎస్ రాజు, సెక్రటరీగా బందెల లక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీగా చావలి శంకర్

శాస్త్రి, ట్రెజరర్ గా జే గంగ ఫణీంద్ర లక్ష్మి, మహిళా ప్రతినిధిగా ఎండి రజీమున్నిసా,మహిళ సెక్రటరీగా కే రమాదేవి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా కే.మురళి పవన్ ఎన్నికయ్యారు. సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు టి. శ్రీనివాసరావు, గురజాడ ఉదయ్ శంకర్, వడ్లని శ్రీరామచంద్రమూర్తి, కారే శరత్ బాబు, అద్దగర్ల రాంబాబు, మాడపాటి సత్యనారాయణ రాజు, బి. ఇందిర పలువురు న్యాయ వాదులు నూతన బార్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధులకు ప్రోటీన్ కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర - అమలాపురం : శ్రీహరి హాస్పిటల్ పేరమ్మ అగ్రహారం. వైద్యులు డాక్టర్ శ్రీహరి రాయులు. ఎండి జనరల్ మెడిసిన్ వీరి పుట్టినరోజు సందర్భంగా శనివారం స్థానిక సెయింట్ జోసెఫ్ ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో గల వృద్ధులకు ప్రోటీన్ కిట్స్ అందజేశారు. ఫ్రూట్స్, బిస్కెట్స్, టాట గ్లూకోజ్ డ్రింక్స్‌తో కూడిన కిట్లను వృద్ధాశ్రమంలో సేద తీరుతున్న వృద్ధులకు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు పురస్కరించుకొని

ఏదో ఒక సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ శ్రీహరి రాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి రాయులుతో పాటు మెడికల్ రిప్రజెంటేటివ్ అరుణ్ కుమార్, ఓల్డ్ ఏజ్ హెూం నిర్వాహకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కన్నబాబు పరామర్శ

విశాలాంధ్ర - కరప : ఇటీవల కాలంలో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు శనివారం పరామర్శించారు. కరప ప్రముఖ న్యూస్ ఛానల్ టివి 5 రిపోర్టర్ దేవగుప్త మూర్తి,రాజ్ న్యూస్

రిపోర్టర్ సాంబశివరావు తండ్రి వీరభద్రరావు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఓదార్చారు. కరప గ్రామంలో చోడపునిడి కొండ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. పేపకాయల పాలెం గ్రామంలో సాఫ్ట్వేర్ ఉద్యోగి పి మణికంఠ, గొడ్డటపాలెం గ్రామంలో వాసంశెట్టి అప్పారావు, కరప గ్రామం నాగాల చంద్రమ్మ, తదితర కుటుంబాలను కన్నబాబు పరామర్శించారు. ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, నక్కాసత్తిబాబు, చంటి, సర్పంచ్ ఆశాజ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

విశాలాంధ్ర-భీమవరం : ధాన్యం సేకరణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ,రైతులకు కనీస మద్దతు ధర అందించేలా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు జేవీ మురళి ఆదేశించారు. శనివారం జిల్లా

కలెక్టరేట్ జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ చైర్మన్, లారీ అసోసియేషన్ ప్రతినిధులతో జిల్లా జాయింటు కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు 2023 లో రైతులందరూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సద్వినియోగం చేసుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో గ్రామ సభలు ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు బరోసా కేంద్రాల్లో సిబ్బందికి , టెక్నికల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని అయన తెలిపారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చెయ్యాలని ఎవరికి ఏ సమస్య తలెత్తినా కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు.గత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రబీలో అటువంటి అంశాలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు రబీ సీజన్ లో ధాన్యం సేకరణను ప్రారంభించే ముందు టెక్నికల్ పర్సన్ ద్వారా తేమ మీటర్ల అన్నింటిని పరిశీలన చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అవసరాన్ని గుర్తించడం ద్వారా కిసాన్ డ్రోన్ల ను రైతుభరోసా కేంద్రాల ద్వారా గ్రౌండింగ్ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఎక్కడ ఏ రైతుకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరావు, డీఎస్ఓ యన్. సరోజ, సివిల్ సప్లై డి యం టి. శివ రామ ప్రసాద్, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి టి.ఉమామహేశ్వర రావు, డి సి వో యం.రవి కుమార్,డి ఎల్ డి ఓ కె సి హెచ్ అప్పా రావు, తర అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరామరాజు, వైస్ ప్రెసిడెంట్ జయరాజు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధి సభ్యులు, తది తరులు పాల్గొన్నారు.

అనపర్తిలో గడపగడపకు ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక పాత ఊరిలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. లబ్ధి పొందిన పథకాలను

లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్తి వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి చేయాలంటూ లబ్ధిదారులను ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జెడ్పీటీసీ సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళి, పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ వారా కుమారి, ఉప సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, యువ నాయకులు మల్లిడి నితిన్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూచిపూడి కోర్సులకు ఆహ్వానం

విశాలాంధ్ర - రాజానగరం : తమ విశ్వవిద్యాలయం లోని డిప్లమా ఇన్ కూచిపూడి కోర్సుకు దరఖాస్తులు, కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆధ్వర్యంలో డిప్లమా ఇన్ కూచిపూడి పార్ట్ టైం కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆదికవి నన్నయ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. ఇందుకు సంబంధించి పత్రిక ప్రకటన శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలపరిమితితో 20 సీట్లతో అనుభవజ్ఞులైన అధ్యాపకురాలిచే డిప్లొమా కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్, డిప్లమా పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు మాత్రమే కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 3వ తేదీ నుండి 18వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ 0883-256611, 9912662500 నెంబర్లను సంప్రదించగలరు.

మా ఆశ నువ్వే..మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : కాకినాడ ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డు, శుభం కాపు కళ్యాణమండపంలో కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన కాకినాడ అర్బన్ లోని 8 డివిజన్ల వైఎస్సార్ సీపీ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో మాజీ కార్పొరేటర్ వైసిపి నాయకులు వడ్డీ మణి కుమార్

ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ నియోజక వర్గ శాసనసభ్యులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు, మరియు ఎంపీ వంగా గీత విశ్వనాథ్, కాకినాడ రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కన్వీనర్లు గృహసారథులు సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వైసిపి కార్యకర్తలతో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల మహిళా విభాగం ఇంచార్జ్ జమ్మల మడక నాగమణి 47 డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజారపు వెంకటలక్ష్మి కుమార్ వైసిపి నాయకులు పాలిక రమణ, భువనేశ్వరి, దైవ కృప, నేరెళ్ళు, జగన్నాథం, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పేద రైతులను మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర - కాకినాడ : పట్టాలిప్పిస్తానని రెండు వందల మంది రైతులను మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శనివారం చేరుకుని

తమ ఆవేదనను ఫిర్యాదు పూర్వకంగా తెలియజేశారు. సుమారు వందల యేళ్ళ నుండి సాగు చేసుకుంటున్న భూమికి హక్కులు కల్పించి పట్టాలు ఇప్పిస్తానని అదే గ్రామానికి చెందిన వ్యక్తి సుమారు 200 మంది రైతుల వద్ద 20 వేల నుండి 30 వేల వరకు వసూలు చేసి ఆ సొమ్ముతో ఆ భూమి తన పేరు మీద తన స్నేహితుడు పేరు మీద పట్టాలు పొంది పట్టాదారు పాస్ పుస్తకం టైటిల్ డీడ్ వంటి రెవిన్యూ హక్కులు పొంది తోటి రైతులను మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 1950సంవత్సరం నుండి తమ ఆధీనంలో ఉన్న భూమిని సాగుచేసుకొంటూ తమ పూర్వీకులు కుటుంబ పోషణ సాగిస్తున్నారని అదే బాటలో తాము కూడా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో తమలో ఒకరిగా ఉన్న సాకా కృష్ణారావు అనే వ్యక్తి ఎప్పటి నుండో మన ఆధీనంలో ఉన్న భూమిని కాపాడు కునేందుకు పట్టాలు తెస్తానని అందుకు చాలా డబ్బులు ఖర్చు అవుతుంది అని చెప్పి ఒక్కొక్క రైతు వద్దా 20 వేల నుండి 30 వేల వరకు వసూలు చేసి వచ్చిన సొమ్ముతో స్థానిక రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఆ భూమిని తన పేర కొంత, కర్నూలుకు చెందిన తన స్నేహితుడు మునిగేరు మదన్ మోహన్ పేరు మీదా పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్లను సృష్టించుకుని ఇపుడు ఆ భూమి అంతా తనకే చెందుతుందని అంటున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణ విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

జాతీయ స్కాలర్ షిప్ పరీక్షకు శిక్షణ ఇచ్చిన హేమకు సన్మానం

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఇటీవల దేశ వ్యాప్తంగా నిర్వహించిన యన్‌యంయంయస్ పోటీపరీక్షల్లో మారుమూల కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పది మంది విద్యార్థులను అర్హత సాధించేటట్టు చేయడం నభూతో నభవిష్యత్ అని పాఠశాల విద్యాకమిటి చైర్మెన్ గిడ్ల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో విధ్యాకమిటీ చైర్మెన్ అధ్యక్షతన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు అభినందన సభ నిర్వహించారు. ఈ అభినందన సభలో ఇటీవల పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు నేషనల్ మెరిట్ మినిట్స్ స్కాలర్ షిప్స్‌కు ఎంపిక అయ్యేట్టు విద్యార్థులను తిర్చిదిద్దిన సైన్స్ మాస్టర్ లంకె హేమ శ్రీనివాస్‌కు విద్యార్థుల తల్లితండ్రులు, పాటశాల ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్రీనివాస్‌కు దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. అనంతరం నేషనల్ స్కాలర్ షిప్స్ అర్హత సాధించిన విద్యార్థుల తల్లితండ్రులు సన్మాన గ్రహీత యల్‌హెచ్ శ్రీనివాస్‌కు బంగారు ఉంగరం బహూకరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులుబి శ్రీవల్లి, సీత మహాలక్ష్మి, రాజు, గ్రామ పంచాయతీ సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, గ్రామ పెద్దలు నల్లా నరసింహమూర్తి, జగడం బాలయ్య, అయితాబత్తుల శ్రీనుబాబు, నందిక శ్రీనివాస్, నల్లా రాంబాబు, పాశం చంద్రరావు, వాసంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - గోపాలపురం : బాటసారులు, ప్రజల దాహార్తి తీర్చడానికి తెదేపా నాయకులు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని గోపాలపురం ప్రాంతీయ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆబోతు అనిల్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక చెక్పోస్ట్

సెంటర్ మరియు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వద్ద తెదేపా నాయకులు పిన్నమనేని రోహిత్, మద్దిపాటి రమేష్, ఈలి శరత్ బాబు, కుందుల నారాయణ ఆర్థిక సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులను అభినందించారు, లీటరు మంచినీళ్లు 20 రూపాయలకు అమ్మే ఈ కాలంలో తెదేపా నాయకులు తమ ఆర్థిక సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవలు అందించడంలో తెలుగుదేశం పార్టీ అగ్రగామిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దాసరి రామారావు కోశాధికారి టి. గాబ్రియల్, సహాయ కార్యదర్శి చిర్రా కృపారావు, జానపాటి కిషోర్, తెదేపా నాయకులు కూన పాము ప్రసాద్, ఎస్కే సికిందర్, జేష్ఠ శ్రీనివాసరావు, తానేటి వీరరాఘవులు, మల్లిపూడి సుబ్బారావు, శ్రీనివాస్, పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సహజం

విశాలాంధ్ర - రాజానగరం : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,రెండింటిని సమానంగా స్వీకరించాలని గైట్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.సుబ్బరాజు అన్నారు. మండలంలోని గైట్ కళాశాలలో గత రెండు

రోజులుగా జరిగిన జెఎన్టియూకె సెంట్రల్ జోన్ చదరంగం,షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాపోటీలు శనివారం ముగిశాయి.విజేతలకు బహుమతులు ప్రదానం చేసేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాది అన్నారు.అయితే పోటీల్లో పాల్గనడం ముఖ్యమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వి.ఎస్.ఎన్. మూర్తి,వ్యాయమ అధ్యాపకులు డాక్టర్ సి ఎం హెన్రీ,తదితరులు పాల్గొన్నారు.

సాటివారికి సాయపడదాం : డాక్టర్ చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కాకినాడ మేముసైతం మీకోసం క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ నూతన అధ్యక్షులు అలై ఎంవివి గణేష్ అధ్యక్షతన వాకలపూడి గ్రీన్ ఫీల్డ్ అందుల ఆశ్రమ పాఠశాలలో క్లబ్ పూర్వపు కోశాధికారి అలై పి ప్రసన్న స్నేహితురాలు శ్వేత షిండే జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నెలకు

సరిపడా కిరాణా సరుకులు, అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మెన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్స్ డిస్ట్రిక్ట్ 106 వైస్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సాటి వారికి సహాయ పడాలంటే మనకి గొప్ప మనసు ఉండాలని మనం చేసే చిన్న సహాయం వారికి ఎంతో ఆనందాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఇస్తుందని జన్మదిన సందర్భంగా అందులో ఆశ్రమం నందు వారికి అవసరమైన సరుకులను ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు చేసి సాటివారికి సాయపడాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ నూతన కార్యదర్శి అలైను బి. సత్య కోశాధికారి అలై బి. శ్రీను, క్లబ్ పూర్వపు అధ్యక్షురాలు అలై మన్యం దుర్గా సుభద్ర మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పల్లంకుర్రులో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర - కాట్రేనికోన : పల్లంకుర్రులో శ్రీవెంకటేశ్వర స్వామి వారి కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మండపంలో స్వామివారిని అమ్మవార్లను ఉత్సవమూర్తులుగా అలంకరించి అర్చకస్వాములు కల్యాణ వేదికపై తీసుకువచ్చి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాంగల్యపూజ, మాంగల్య ధారణ కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ వెంకటేశ్వరుని కల్యాణాన్ని కంచుస్తంభం శ్రీలక్ష్మి దుర్గా, పళ్లంరాజు దంపతుల చేతుల మీదుగా అర్చకులు సుదర్శన ఫణి, రాంబాబు, జనార్దన్ ఆచార్యులు అర్చక బృందం కనుల వైభవంగా కల్యాణం జరిపించారు. కళ్యాణానికి విశేష సంఖ్యలో హాజరైన భక్తులు కల్యాణాన్ని కనులారా తిలకించి పులకించిపోయారు. కళ్యాణ కార్యక్రమం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీభూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్వాహకులు కశిరెడ్డి ఆనంద్ పర్యవేక్షణలో బారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీర్థం జరిగింది. అనంతరం స్వామి వారి లడ్డును కసిరెడ్డి ఆనంద్ కుమార్తె కసిరెడ్డి సరయు వేలంలో పాడుకొన్నారు.